




## 'రణబాలి' విడుదల వాయిదా?

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'రణబలి'. ఈ క్రేజీ జోడీ పెళ్లైన తర్వాత కలిసి నటిస్తున్న మొదటి సినిమా కావడంతో ప్రేక్షకుల్లో భారీ హైప్ క్రియేట్ అయింది. టాక్సీవాలా, శ్యామ్ సింగ రాయ్ వంటి వైవిధ్యమైన కథలను అందించిన దర్శకుడు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో రాబోతున్న ఈ ప్రతిష్టాత్మక పీరియాడిక్ యాక్షన్ డ్రామాను మైత్రీ మూవీ మేకర్స్, టిసిరీస్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. ఈ సినిమా కథాంశం చాలా ఆసక్తికరంగా ఉండబోతోంది. 1854 నుండి 1878 మధ్య కాలంలో జరిగిన రాయలసీమ కరువు మరియు బ్రిటిష్ పాలన నేపథ్యంలో సాగే ఒక పవర్‌ఫుల్ విప్లవాత్మక కథతో 'రణబలి' ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే, మూవీ మేకర్స్ ఈ సినిమాను సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే.

దీంతో విజయ్, రష్మిక ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడు థియేటర్లలో ఈ విజువల్ వండర్‌ను చూద్దామా అని ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. కానీ అనుకొని విధంగా ఈ చిత్రం వాయిదా పడినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 'రణబలి' సినిమా సెప్టెంబర్ 11న విడుదల వాయిదా పడనుందని టాక్. ఈ మూవీకి సంబంధించిన విజువల్ ఎఫెక్ట్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కావడానికి మరికొంత సమయం పట్టేలా ఉందని, అందుకే సినిమాను వాయిదా వేసే ఆలోచనలో చిత్ర యూనిట్ ఉన్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ మిస్ అయితే, కొత్త విడుదల తేదీగా దసరా పండగ సీజన్‌ను టార్గెట్ చేస్తూ.. అక్టోబర్ నెలలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్. ఒకవేళ ఇదే నిజమైతే రౌడీ ఫ్యాన్స్‌కు ఇది కాస్త నిరాశ కలిగించే విషయమే అయినప్పటికీ, అవుట్‌పుట్ అద్భుతంగా రావడం కోసమే చిత్రబృందం ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## పండంటి బిడ్డకు జన్మనిచ్చిన నారా రోహిత్ భార్య

టాలీవుడ్ హీరో నారా రోహిత్ కుటుంబంలోకి సరికొత్త అతిథి వచ్చారు. కడుపుతో ఉన్న ఆయన భార్య శిరీష ఇటీవల పండంటి బిడ్డకు జన్మనిచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. శిరీష మగబిడ్డకు జన్మనిచ్చినట్లు సమాచారం. కొత్త జీవితాన్ని ప్రారంభించిన కొద్ది నెలల్లోనే ఈ దంపతులు తల్లిదండ్రులుగా ప్రమోషన్ పొందడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు, సినీ సెలబ్రిటీలు కంగ్రాట్స్ చెబుతున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్న తల్లి, బిడ్డ ఇద్దరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు సమాచారం. నారా రోహిత్ ఇంట్లోకి వారసుడు అడుగుపెట్టాడనే గుడ్ న్యూస్ బయటకు రావడంతో అటు నందమూరి, ఇటు నారా అభిమానులు నెట్టింట తెగ హడావుడి చేస్తున్నారు.



సోషల్ మీడియా వేదికగా ఫొటోలను షేర్ చేస్తూ పండగ చేసుకుంటున్నారు. కాగా.. నారా రోహిత్, శిరీషల పెళ్లి గతేడాది అత్యంత ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. 'ప్రతినిధి-2' సినిమాలో వీరిద్దరూ హీరో హీరోయిన్లుగా నటించారు. ఆ మూవీ షూటింగ్ సమయంలోనే వీరి మధ్య పరిచయం ఏర్పడి, అది కాస్తా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల పెద్దలను ఒప్పించి వీరు పెళ్లి పీటలెక్కారు. 2024 అక్టోబర్ 13న ఘనంగా నిశ్చితార్థం జరుపుకున్న ఈ జంట.. ఆ తర్వాత 2025 అక్టోబర్ 30న హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత ఘనంగా వివాహం చేసుకున్నారు. పెళ్లయిన కొన్ని నెలలకే తమ జీవితంలోకి సరికొత్త వెలుగు రావడంతో ఈ స్టార్ కపుల్ ఎంతో ఆనందంలో మునిగిపోయారు. ఆర్టిస్ట్‌గా కెరీర్‌లో బిజీగా ఉన్న రోహిత్, ఇప్పుడు తండ్రిగా తన కొత్త బాధ్యతలను స్వీకరించడానికి సిద్ధమయ్యారు.



## టాలీవుడ్‌లో నివేదా హవా

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ నివేదా పేతురాజ్ కొంతకాలం పాటు తన పర్సనల్ లైఫ్ కారణాల వల్ల సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చారు. లవ్, బ్రేకప్ వంటి ఒడిదొడుకులను ఎదుర్కొన్న తర్వాత ఆమె మళ్లీ తన కెరీర్‌పై ఫోకస్ పెట్టారు. ఇప్పుడు తన సెకండ్ ఇన్నింగ్స్‌లో వరుస ఆఫర్లను దక్కించుకుంటూ టాలీవుడ్‌లో ఫుల్ ఫామ్‌లోకి వచ్చేశారు. ఇటీవల సీనియర్ మోస్ట్ డైరెక్టర్ సింగీతం శ్రీనివాస్ రావు దర్శకత్వంలో వచ్చిన 'సింగ్ గీతం' సినిమాలో నివేదా ఒక కీలక పాత్రలో నటించారు. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలవడంతో ఆమె కెరీర్‌కు ప్లస్ పాయింట్ అయింది. అంతేకాకుండా 'సింగ్ గీతం' సక్సెస్‌తో నివేదా రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పుడు ఆమెకు స్టార్ హీరో సినిమాల్లో క్రేజీ చాన్సులు వస్తున్నాయి.

ఒక్క హిట్‌తో మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిన నివేదా.. ఇప్పటికే మెగా-158లో కీలక పాత్రలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నారు. ఆమె పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను కూడా కంప్లీట్ చేసే పనిలో పడ్డారు. అలాగే వెంకటేష్-త్రివిక్రమ్ కాంబోలో రాబోతున్న 'ఆదర్శ కుటుంబం'చిత్రంలోనూ నివేదా నటించనున్నారు. షూటింగ్స్‌లో పాల్గొంటూ ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో నివేదా పేతురాజ్‌కు టాలీవుడ్‌లో మరో బంపర్ ఆఫర్ వచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని 'రాపో-23' సినిమాలో నివేదాను మెయిన్ హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు టాక్. ప్రస్తుతం దీనికి సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాతో రామ్ దర్శకుడిగా మారుతుండటం విశేషం. అయితే ఒకేసారి మెగాస్టార్, వెంకటేష్, రామ్ వంటి క్రేజీ స్టార్స్ సినిమాల్లో అవకాశాలు రావడంతో నివేదా ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. ఈ మూడు చిత్రాలు కనుక హిట్టయితే నివేదా పేతురాజ్ కెరీర్ టాప్ గేరులోకి వెళ్లడం ఖాయమని, ఇవి ఆమె లైఫ్‌లో మైలురాళ్లుగా నిలుస్తాయని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## డిమాంటి కాలనీ-3 రిలీజ్ డేట్ ఫిక్స్

భారీ ప్రేక్షకాదారణ పొందిన డిమాంటి కాలనీ ఫ్రాంచైజీలో వస్తున్న మరో చిత్రం 'డిమాంటి కాలనీ-3'. 'ది ఎండ్ ఈజ్ టూ ఫార్ అవే' అనే ట్యాగ్ లైన్‌తో తెరకెక్కుతోన్న ఈ మూవీని అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో సుధన్ సుందరం, మనీష్ సింఘాల్, దుర్గా రామ్ చౌదరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రియా భవానీ శంకర్, ఆండీ జాస్లైన్, గురు సోమసుందరం, కదిర్, ఆషిక్ హుస్సేన్స్, అర్చన రవి చంద్రన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే రెండు భాగాలుగా వచ్చిన ఈ సినిమా ఒక దానిని మించి మరోటి భారీ విజయాన్ని అందుకుని ప్రేక్షకులను భయపెట్టాయి. ఇప్పుడు వచ్చే డిమాంటి కాలనీ-3పై కూడా ఆడియన్స్‌లో విపరీతమైన క్రేజ్ ఏర్పడగా.. ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందో అని ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే రిలీజ్ డేట్‌పై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు మేకర్స్. 'ఈ ప్రదేశం గురించి ఆలోచిస్తేనే ఒళ్లు గగుర్పొడుస్తుంది.. ఉత్కంఠ కలుగుతుంది, పీడకలలు వస్తాయి. ఆ చీకటిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి!!! డిమాంటి కాలనీ-3 తలుపులు తెరుచుకోబోతున్నాయి!! సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది' అంటూ అదిరిపోయే పోస్టర్‌ను షేర్ చేశారు.




## ఆనంద్ దేవరకొండ ఎపిక్ రిలీజ్ ఆరోజే!

టాలీవుడ్‌లో వినూత్నమైన కథలను ఎంచుకుంటూ తనదైన ముద్ర వేస్తున్న యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యారు. ఆయన నటిస్తున్న సరికొత్త మూవీ 'ఎపిక్'. ఆదిత్య హసన్ దర్శకత్వంలో వైష్ణవి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా అనౌన్స్‌మెంట్ రోజు నుంచే ప్రేక్షకుల్లో భారీ అంచనాలను రేకెత్తించి ఇప్పుడు థియేట్రికల్ రిలీజ్‌కు లైన్ క్లియర్ చేసుకుంది. ఈ ఏడాది మోస్ట్ యాంటిసిపేటెడ్ థ్రిల్లర్‌గా వస్తున్న 'ఎపిక్' చిత్రాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారని తెలుస్తోంది.




ఈ సినిమాకు 'ఎపిక్' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టడం వెనుకే ఒక పెద్ద సస్పెన్స్ దాగి ఉందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. కథాంశం ఎంతో వైవిధ్యంగా ఉండటంతో పాటు, ఆనంద్ దేవరకొండ కెరీర్‌లోనే ఇది అత్యధిక బడ్జెట్‌తో, హై టెక్నికల్ వాల్యూస్‌తో తెరకెక్కుతున్నట్లు టాక్. ఈ చిత్రంలో ఆనంద్ మునుపెన్నడూ కనిపించని ఒక సరికొత్త మేకోవర్‌లో కనిపించబోతున్నారు. జూలై చివరి వారంలో పెద్దగా వేరే భారీ చిత్రాల పోటీ లేకపోవడం కూడా ఈ సినిమాకు కలెక్షన్ల పరంగా ప్లస్ పాయింట్ కానుంది. నాగావంశీ నిర్మిస్తున్న ఈ సినిమా #90స్ సిరీస్ కి కొనసాగింపుగా ఉంటుందని, రోహన్ క్యారెక్టర్ పెద్దయ్యాక జరిగే కథగా ఉంటుందని టీం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.